అభివృద్ధి మార్గానికి తొలి అడుగు.. శిశు వికాసం

శిశు వికాసం

- శాస్త్రీయంగా ఫలదీకరణం చెందిన ఒక కణం నుంచి మానవ జీవక్రియ ప్రారంభమవుతుంది
- శిశువుగా జన్మించి, వయోజనుడై, వార్ధక్యంతో అంతిమ దశకు చేరుకొని, శైథిల్యం చెందేవరకు జరిగే ప్రక్రియనే పెరుగుదల వికాసం, పరిపక్వతలుగా భావిస్తాం
- మనోవిజ్ఞాన శాస్త్రంలో ప్రతీ అంశాన్ని ప్రవర్తన రూపంలో అధ్యయనం చేస్తారు.
- ప్రవర్తన అంటే – ఒక వ్యక్తి చర్యలే ఆ వ్యక్తి ప్రవర్తన, ఒక జీవిలోని అనేక రకాల సమస్త కార్యక్రమాల సముదాయం. ఒక జీవిలోని అనేక నిర్దిష్టమైన ప్రతిస్పందనల సముదాయం
- ఒక వ్యక్తి ప్రవర్తనను ఎంతగానో ప్రభావితం చేసే ముఖ్య అంశాలు మూడు. అవి

1. **పెరుగుదల/వృద్ధి**
   - వ్యక్తి శారీరక అవయవాల్లో వచ్చే మార్పు
2. **వికాసం/అభివృద్ధి**
   - వ్యక్తి మానసిక అంశాల్లో వచ్చే మార్పు
3. **పరిపక్వత/పరిణతి**
   - వ్యక్తికి పుట్టుకతో వచ్చిన సామర్థ్యాల్లో వచ్చే మార్పు

1. **పెరుగుదల**
   - జీవుల శారీరక అవయవాలకు సంబంధించి ఆకారంలో కానీ, నిర్మాణంలో కానీ సంభవించే ఒక పరిణామాత్మక/గణాత్మక మార్పును పెరుగుదల అంటారు
   - పెరుగుదల ముఖ్యంగా 2 రకాలు అవి.

1. బహిర్గత పెరుగుదల – వ్యక్తి పొడవు, బరువు, ముఖ కవళికల్లో మార్పులు
2. అంతర్గత పెరుగుదల – వ్యక్తి నాడీ వ్యవస్థలో, గ్రంథుల్లో వచ్చే మార్పులు

- పెరుగుదల వ్యక్తి వికాసాన్ని నిర్ణయించి, పునాదిని వేస్తుంది
- పెరుగుదలను కచ్చితంగా కొలవవచ్చు. ఇది జీవితాంతం కొనసాగక ఒక దశలో ఇక వయస్సు దగ్గర ఆగిపోతుంది
- పెరుగుదల అనే పదాన్ని శారీరక మార్పులకు మాత్రమే వాడుతాం

ఉదా. ఒక వ్యక్తి ఎత్తు, బరువు పెరగడం, గుండె, మెదడు పరిమాణం వృద్ధి చెందడం మొదలైనవి

- శారీరక, నిర్మాణ మార్పులను సూచిస్తుంది పెరుగుదల – క్రో&క్రో

వికాసం

- జీవిలో కలిగే పరిమాణాత్మక/గణాత్మక మార్పులతో పాటు గుణాత్మక మార్పులను అభివృద్ధి వికాసం అంటారు
- ఇక్కడ గుణాత్మక మార్పు అంటే వ్యక్తిలోని ప్రజ్ఞ, సామర్థ్యాలు, సృజనాత్మకత, మూర్తిమత్వం, శీలనిర్మాణం, విధుల్లో సమర్థత, క్లిష్టత, నైపుణ్యాలు మొదలైన మానసిక అంశాల్లో వచ్చే మార్పు
- పైన పేర్కొన్న అంశాలు మానసిక, ఉద్వేగ, సాంఘిక, నైతిక, సంజ్ఞానాత్మక అంశాలకు చెంది ఉంటాయి.
- వికాసం తల్లి గర్భంలోని పిండ దశ నుంచి జీవితాంతం వరకు కొనసాగుతుంది

నిర్వచనాలు

- వికాసమంటే ఆకారాలను, ప్రకార్యాలను సమైక్యం చేసి, విశదపరిచే క్లిష్ట ప్రక్రియ – అండర్సన్
- వికాసం పరిమాణాత్మక/గణాత్మక, గుణాత్మక మార్పులను సూచిస్తుంది – ఎలిజబెత్ హర్లాక్
- వికాసం అనేది పరిపక్వత, అనుభవం ఫలితంగా క్రమబద్ధంగా ఊహించదగిన నమూనాలో సంభవించే మార్పుల ప్రగతిశీల శ్రేణి – ఎలిజబెత్ హర్లాక్
- వ్యక్తి సాంఘిక పరిసరాలతో జరుపుకొనే పరస్పర చర్యల ఫలితమే వికాసం – ఎరిక్సన్
- క్రమబద్ధమైన, పొందికైన, పురోగమన మార్పులుగా వికాసం నిర్వచించారు
- క్రమబద్ధమైన, పొందికైన అనే పదాలు వ్యక్తిలో జరిగిన, జరిగే, జరగబోయే మార్పుల మధ్య కచ్చితమైన సంబంధం ఉంటుందని సూచిస్తాయి
- పురోగమన మార్పు అంటే వెనుకకు కాకుండా ముందుకు సాగే మార్పు అని అర్థం

పెరుగదల, వికాసం మధ్యగల సంబంధం

- పెరుగుదల, వికాసం అనే పదాలను పర్యాయ పదాలుగా ఉపయోగిస్తారు. వాస్తవం లో ఇవి రెండూ భిన్నమైనవి. రెండూ విడదీయరానివి. ఎందుకంటే ఒకటి లేకుండా రెండోది లేదు.
- పెరుగుదల, వికాసాలు ఏకకాలంలో సాగుతూ ఒకదానిపై ఒకటి ఆధారపడతాయి
- పెరుగుదల కంటే వికాసం విస్తృతమైనది. పెరుగుదల వికాసంలో ఒక భాగం మాత్రమే
- పెరుగుదల తెచ్చిన గణాత్మక మార్పులు వల్ల వికాసం జరిగి, ఆ వికాసం గుణాత్మక మార్పులకు దారితీస్తుంది

పరిపక్వత/పరిణితి

- వ్యక్తికి పుట్టుకతో వచ్చే సహజాతాలు/సహజ సామర్థ్యాలు వయస్సుతో పాటు అభివృద్ధి చెందడమే పరిపక్వత/పరిణతి
- అనువంశికంగా వచ్చిన శారీరక, మానసిక లక్షణాంశాల సహజ అభివృద్ధే పరిపక్వత
- పరిపక్వత అంటే జన్యు పటిష్టాన్ని తెలుపు తుంది. ఇది ముందుగా నిర్ణయించిన ప్రణాళికా మార్పుల్లో జరుగుతుంది – క్రైగ్
- పరిపక్వత అనేది జన్యు ప్రభావాల సంకలనం, స్వీయ పరిమితితో కూడిన జీవిత వలయంలో ఇది కార్యక్రమయుతంగా పనిచేస్తుంది – గెస్సెల్

నోట్ : ప్రాథమిక, ద్వితీయ, లైంగిక లక్షణాల అభివృద్ధి 'పరిపక్వతకు' చెందుతుంది.

- పరిపక్వతపై అధ్యయనం చేసిన వారు – ఉడ్‌వర్త్

పరిపక్వత లక్షణాలు

1. జైవికమైనది
2. శిక్షణ అవసరం లేని అంతర్గత ప్రక్రియ
3. బాహ్య కారకాలతో సంబంధం లేనిది
4. అభ్యసన ప్రమేయం లేకుంగా జరిగే ప్రక్రియ
5. స్వీయ ప్రక్రియే కానీ ఆర్జిత ప్రక్రియ కాదు
6. జీవి పెరుగుదల, వికాసాలకు ప్రాథమిక కారణం

- శిశువు పరిణితి ఫలితంగా ఇప్పటి వరకు చేయలేని పనిని ఇప్పుడు చేయగలుగుతాడు

ఉదా. పుట్టినప్పుడు తల నిలపలేని శిశువు నాలుగు నెలల వయస్సులో ఎలాంటి శిక్షణ లేకుండా తలను నిలపగలుగుతాడు

- పరిపక్వతలో 2 ప్రక్రియలుంటాయి. అవి

1. శారీరక అవయవాలు పెద్దవి కావడం – దీన్నే పెరుగుదల అంటారు
2. వివిధ శరీర భాగాలు ఐక్యపడి సామరస్యంగా కలిసి పనిచేయడం – దీన్నే వికాసం అంటారు

- సాధారణంగా ఈ 2 ప్రక్రియలు ఒకటిగా సంభవిస్తాయి
- వ్యక్తి వికాసంలో పరిపక్వత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. శిశువు పరిపూర్ణ వికాసానికి పరిపక్వత, అభ్యసనం రెండూ అత్యంత అవసరం.
- ఇవి రెండూ ఒకదానికొకటి అనుసరిస్తాయి. పరిపక్వత లేనిదే అభ్యసనం జరగదు.
- వ్యక్తి వికాసం = f (పరిపక్వత x అభ్యసనం)

Development = f
Maturation x Learning)
D = f (M x L)

నోట్ : వికాసంలాగానే పరిపక్వత కూడా గుణాత్మక ప్రక్రియ

- పెరగుదల, పరిపక్వత అనేవి అనువంశికత/ జన్యు సంబంధమైన అంశాలు
- వికాసం అనేది అనువంశికత, పరిసర సంబంధం అంశం
- వికాసం అనేది అనువంశికత, పరిసర సంబంధం అంశం

1. కాళ్లు, చేతులు, గుండె ఎదగడం – పెరుగుదల
2. చదవడం, రాయడం, ఈదడం, ఆడటం – వికాసం
3. పాకడం, నిలబడటం, నడవడం, పరిగెత్తడం – పరిపక్వత

పెరగుదల, వికాసం మధ్య గల భేదాలు

- పెరగుదల (ఆకారానికి సంబంధించినది)
- ఇది శారీరక అవయవాల్లో వచ్చే మార్పు
- ఇది వ్యక్తి పొడవు, ఎత్తు, బరువు మొదలైన అంశాలకు సంబంధించినది
- ఇది వ్యక్తిలో పరిమాణాత్మక/గణాత్మక మార్పులను మాత్రమే సూచిస్తుంది
- ఇది సంకుచిత భావన
- దీన్ని భౌతికంగా గుర్తించవచ్చును/చూడవచ్చు
- దీన్ని నిర్దిష్టంగా మాపనం చేయవచ్చు. ఉదా. వ్యక్తి బరువు
- పెరగుదల వికాసంలో ఒక భాగం.
- పెరగుదల జీవితాంతం కొనసాగక శారీరక అవయవాలు పరిపక్వత చెందగానే ఆగిపోతుంది
- ఇది శారీరక పెరుగుదల అనే అంశానికి మాత్రమే పరిమితం
- పెరుగుదల వల్ల వికాసం జరగవచ్చు.

ఉదా. ఒక పిల్లవాడు శారీరకంగా లావుగా కనిపించవచ్చు. ఇందువల్ల అతనిలో గుణాత్మకమైన మార్పులు రావాలని లేదు.

- దీనిపై అనువంశికత ప్రభావం ఉంటుంది

పెరగుదలకు ఉదాహరణలు : ఎత్తు, లావు, బరువు

పెరగుదల : సరళం, సంక్షిప్తం, నిర్దిష్టం, నిర్మాణాత్మకం, పరిమాణాత్మకం

వికాసం (ప్రకార్యాలకు సంబంధించినది)

- ఇది మానసిక అంశాల్లో వచ్చే మార్పు
- ఇది వ్యక్తి ప్రగతిశీలక మార్పులకు సంబంధించినది
- ఇది వ్యక్తిలో గణాత్మక మార్పులతో పాటు గుణాత్మక మార్పులను సూచిస్తుంది
- ఇది సమగ్ర, విస్తృతమైన భావన
- ఇది అంతర్గత జరుగుతుంది. కాబట్టి చూడలేం. కానీ ఫలితాలు కనిపిస్తాయి.
- దీన్ని నిర్దిష్టంగా మాపనం చేయలేం. కానీ పరిశీలించి కొంతవరకు అంచనా వేయవచ్చు. ఉదా. వ్యక్తి నైతికత
- వికాసంలో పెరుగుదల ఒక భాగం మాత్రమే
- వికాసం జీవితాంతం కొనసాగే నిరంతర ప్రక్రియ
- ఇది వివిధ శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక, నైతిక మొదలైన మార్పులను సూచిస్తుంది
- పెరగుదల లేకపోయినా వికాసం జరుగుతుందని చెప్పవచ్చు.

ఉదా. కొంతమంది ఎత్తు, బరువు పెరగకుండానే సామాజికంగా, మానసికంగా వికాసం చెందవచ్చు.

- దీనిపై అనువంశికత, పరిసరాల ప్రభావం ఉంటుంది
- వికాసానికి ఉదాహరణలు : రాయడం, చదవడం

వికాసం: సంక్లిష్టం, సంకీర్ణం, గతిశీలం, క్రియాత్మకం అయినది

టెట్ ప్రత్యేకం
సైకాలజీ

1. **వ్యక్తి ప్రవర్తనను ప్రభావితం చేసే ముఖ్యమైన అంశం కింది వాటిలో ఏది?**
   1) పెరుగుదల ఒక్కటే ప్రభావితం చేస్తుంది
   2) వికాసం ఒక్కటే ప్రభావితం చేస్తుంది
   3) పరిపక్వత/పరిణితి ఒక్కటే ప్రభావితం చేస్తుంది
   4) పై మూడు ప్రభావితం చేస్తాయి
2. **జీవుల శారీరక అవయవాలకు సంబంధించి ఆకారంలోగానీ, నిర్మాణంలో కానీ సంభవించే ఒక పరిమాణాత్మక గణాత్మక మార్పును ఏమంటారు?**
   1) పెరుగుదల 2) వికాసం
   3) పరిపక్వత 4) అభ్యసనం
3. **ఒక జీవిలో పెరుగదలతో పాటు సంభవించే గుణాత్మక మార్పులను ఏమంటారు?**
   1) పరిపక్వత 2) వికాసం
   3) పెరగుదల 4) అభ్యసనం
4. **పుట్టుకతోనే వ్యక్తిలో ఉన్న సహజ సామర్థ్యాలు వయసుతో పాటు క్రమంగా వికసించడాన్ని ఏమంటారు?**
   1) వికాసం 2) పెరుగుదల
   3) పరిపక్వత 4) అభ్యసనం
5. **ప్రజ్ఞ, సామర్థ్యాలు, సృజనాత్మకత, మూర్తి మత్వం, శీలనిర్మాణం, విధుల్లో సమర్థత, క్లిష్టత, నైపుణ్యాలు మొదలైనవి మానసిక అంశాల్లో జరిగే మార్పు?**
   1) పెరుగుదల 2) వికాసం
   3) పరిపక్వత 4) అభ్యసనం
6. **అనువంశికంగా వచ్చిన శారీరక, మానసిక లక్షణాంశాల సహజ అభివృద్ధిని ఏమంటారు?**
   1) పరిపక్వత 2) పెరుగుదల
   3) వికాసం 4) పైవన్నీ
7. **మెదడు పెరగడం వల్ల, వ్యక్తి నేర్చుకొనే సామర్థ్యాన్ని, వివేచనా సామర్థ్యాన్ని పొందుతా డు అనే వాక్యం దేన్ని సూచిస్తుంది?**
   1) అభ్యసనం 2) పెరుగుదల
   3) పరిపక్వత 4) వికాసం
8. **క్రమబద్ధమైన, పొందికైన, పురోగమన మార్పులుగా నిర్వచించిన అంశం ఏది?**
   1) పెరుగుదల 2) పరిపక్వత
   3) వికాసం 4) అభ్యసనం
9. **కింది వాటిలో బుద్ధిమాంద్యులకు చెందిన వాక్యం?**
   1) మానసిక అభివృద్ధి ఉంది కానీ శారీరక అభివృద్ధి లేదు
   2) శారీరక అభివృద్ధి ఉంది కానీ మానసిక అభివృద్ధి లేదు
   3) శారీరక, మానసిక అభివృద్ధి లేదు
   4) శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతాడు.

జవాబులు

1.4	2.1	3.2	4.3
5.2	6.1	7.4	8.3
9.2	10.2		

శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

విద్య, ఉద్యోగ సమాచారం

అసిస్టెంట్లు..

ఏఏఐ కార్గో లాజిస్టిక్స్ అండ్ అల్లైడ్ సర్వీసెస్ కంపెనీ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 166
- **పోస్టులు:** అసిస్టెంట్ (సెక్యూరిటీ)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఇంగ్లిష్, హిందీ, స్థానిక భాషలో రాయడం, చదవడం వచ్చి ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 30
- **వెబ్‌సైట్:** https://aaiclas.aero/career

రైల్‌టెల్‌లో..

రైల్వే శాఖ పరిధిలోని రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 48
- **పోస్టులు:** అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- **విభాగాలు:** టెక్నికల్, మార్కెటింగ్, ఫైనాన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 30
- **వెబ్‌సైట్:** https://www.railtel.in

కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో...

ఉడుపి కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్
- **విభాగాలు:** ప్లానింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, హెచ్ఆర్, ఐటీ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 23
- **వెబ్‌సైట్:** www.udipicsl.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- టెట్, పోటీ పరీక్షలు: బయాలజీ, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'విశ్వమానవ హక్కుల ప్రకటన'ను ఎప్పుడు జారీ చేశారు?

గ్రూప్-డీ, ఎస్ఐ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

1. **ప్రాథమిక హక్కులకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?**
   ఎ. ఇంగ్లండ్ రాజు జాన్ ఎడ్వర్డ్–1 తొలిసారి తన దేశ ప్రజలకు ప్రాథమిక హక్కులను ప్రసాదించారు
   బి. 1215లో ఇంగ్లండ్‌లో వెలువడిన హక్కుల ప్రకటనను చరిత్రలో మాగ్నాకార్టాగా పేర్కొంటారు
   సి. ప్రాథమిక హక్కులను ఫ్రెంచ్ రాజ్యాంగంలో 'బిల్ ఆఫ్ రైట్స్' గా పేర్కొన్నారు
   డి. మానవులు సంపూర్ణంగా అభివృద్ధి చెందడానికి కావలసిన కనీస హక్కులను 'ప్రాథమిక హక్కులు' అంటారు
   ఎ. ఎ, బి, సి సరైనవి
   బి. ఎ, బి, డి సరైనవి
   సి. బి, సి, డి సరైనవి
   డి. ఎ, బి, సి, డి సరైనవి
2. **కింద అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
   ఎ. ఫ్రెంచి విప్లవ ఆదర్శాలు 'స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం'
   బి. ఫ్రెంచ్ విప్లవానికి 'బైబిల్'గా సోషల్ కాంట్రాక్ట్ థియరీ' అనే గ్రంథాన్ని పేర్కొంటారు
   సి. 'సోషల్ కాంట్రాక్ట్ థియరీ' అనే గ్రంథాన్ని 'రూసో' రచించారు
   డి. ఫ్రెంచ్ జాతీయ సభ 1787లో 'మానవహక్కుల ప్రకటనను' వెలువరించెను
   ఎ. ఎ, బి, సి, డి సరైనవి
   బి. బి, సి, డి సరైనవి
   సి. ఎ, సి, డి సరైనవి
   డి. ఎ, బి, సి సరైనవి
3. **ఐక్యరాజ్యసమితి 'విశ్వమానవ హక్కుల ప్రకటనను' ఎప్పుడు జారీ చేశారు?**
   ఎ. 1948, డిసెంబర్ 10
   బి. 1948, డిసెంబర్,16
   సి. 1948, డిసెంబర్, 23
   డి. 1948, డిసెంబర్, 31
4. **ప్రపంచ మానవహక్కుల దినోత్సవంగా ప్రతిసంవత్సరం ఏ రోజున నిర్వహిస్తారు?**
   ఎ. సెప్టెంబర్, 3 బి. డిసెంబర్, 10
   సి. నవంబర్, 11 డి. జనవరి, 16
5. **కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
   ఎ. ప్రాథమిక హక్కులన్నీ చట్టబద్ధమైన హక్కులే
   బి. చట్టబద్ధమైన హక్కులన్నీ ప్రాథమిక హక్కులే
   సి. ప్రాథమిక హక్కులకు రాజ్యాంగం హామీ ఇచ్చింది
   డి. చట్టబద్ధమైన హక్కులన్నీ ప్రాథమిక హక్కులు కావు
6. **కింద అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
   ఎ. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన 1776లో వెలువడింది
   బి. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన తర్వాత 'ఫిలడెల్ఫియా కన్వెన్షన్' ద్వారా ఏర్పడిన రాజ్యాంగంలో ప్రారంభంలో గల ప్రాథమిక హక్కుల సంఖ్య 8
   సి. అమెరికా రాజ్యాంగంలో 1791, డిసెంబర్, 15న 'బిల్ ఆఫ్ రైట్స్' పేరుతో ప్రాథమిక హక్కులను పేర్కొన్నారు.
   డి. బిల్ ఆఫ్ రైట్స్‌లో అమెరికా పౌరులకు ఉండే వివిధ రకాల హక్కులు స్వేచ్ఛలను పేర్కొన్నారు
   ఎ. ఎ, బి, సి సరైనవి
   బి. ఎ, సి, డి సరైనవి
   సి. ఎ, బి, సి, డి సరైనవి
   డి. ఎ, బి, డి సరైనవి
7. **అమెరికా స్వాతంత్ర్య ప్రకటన (1776) సందర్భంగా 'స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జన్మించిన మానవులు జీవితాంతం వాటితోనే కొనసాగుతారని' ఎవరు పేర్కొన్నారు?**
   ఎ. థామస్ జఫర్‌సన్
   బి. థియోడర్ రూజ్‌వెల్ట్
   సి. విలియం జాన్సన్
   డి. జార్జి వాషింగ్టన్
8. **కింద అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
   ఎ. ప్రాథమిక హక్కులు వేరు, సాధారణ హక్కులు వేరు
   బి. సాధారణ హక్కులకు పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలు చేసిన చట్టాల ద్వారా హామీ ఇవ్వబడును
   సి. కేవలం ప్రజాస్వామ్య దేశాల్లో గల ప్రజలకు మాత్రమే ప్రాథమిక హక్కులుంటాయి
   డి. కమ్యూనిస్టు, నియంతృత్వ, రాజరికం అమల్లో ఉన్న ప్రజలకు హక్కులు ఉండవు
   ఎ. ఎ, బి, సి సరైనవి
   బి. ఎ, సి, డి సరైనవి
   సి. ఎ, బి, సి, డి సరైనవి
   డి. ఎ, బి, డి సరైనవి
9. **'సమాజం చేత కొరవడి, రాజ్యం చేత గుర్తించబడిన అంశాలే హక్కులు' అని ఎవరు వాఖ్యానించారు?**
   ఎ. హెచ్.జె లాస్కి బి. గార్నర్
   సి. జీన్ బోడిన్ డి. థామస్ హాబ్స్
10. **దేశంలో ప్రాథమిక హక్కుల భావనకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?**
    ఎ. బాలగంగాధర తిలక్ 'స్వరాజ్' అనే బిల్లు ద్వారా భారతీయులకు వాక్ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాలని ఆంగ్లేయులను డిమాండ్ చేశారు.
    బి. 'స్వరాజ్' అనే బిల్లును 1895లో బాలగంగాధర తిలక్ ప్రతిపాదించారు
    సి. మహాత్మాగాంధీ 'యంగ్ ఇండియా' పత్రికలో భారతీయులు హక్కులు గురించి పేర్కొన్నారు.
    డి. జవహర్‌లాల్ నెహ్రూ 1931లో 'కామన్‌వెల్త్' అనే పత్రికలో భారతీయుల హక్కుల గురించి వివరించారు.
    ఎ. ఎ, బి, సి సరైనవి
    బి. ఎ, బి, సి, డి సరైనవి
    సి. ఎ, సి, డి సరైనవి
    డి. ఎ, బి, డి సరైనవి
11. **'స్వరాజ్' అనేది బ్రిటిష్ వారు భారతీయలకు ప్రసాదించే ఉచిత కానుక కానిది, అది భారతీయుల స్వయం వ్యక్తీకరణ అని ఎవరు వ్యాఖ్యానించారు?**
    ఎ. మహాత్మాగాంధీ
    బి. దాదాభాయి నౌరోజీ
    సి. గోపాలకృష్ణ గోఖలే
    డి. లాలాలజపతిరాయ్
12. **'భారత ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కులు పునాదిరాళ్ళు' అని ఎవరు వ్యాఖ్యానించారు?**
    ఎ. జవహర్‌లాల్ నెహ్రూ
    బి. లాలాలజపతిరాయ్
    సి. నానీ పాల్కీ వాలా
    డి. బిపిన్ చంద్రపాల్
13. **కింద అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
    ఎ. 1925లో అనిబిసెంట్ 'కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా' అనే బిల్లును ప్రతిపాదించారు
    బి. మోతీలాల్ నెహ్రూ నివేదిక ప్రాథమిక హక్కుల ఆవశ్యకతను గుర్తించినది
    సి. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా అనే బిల్లు ద్వారా ఐర్లాండ్ ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులు వంటివే భారత ప్రజలకు కూడా కల్పించాలని డిమాండ్ చేయడమైనది
    డి. భారత జాతీయ కాంగ్రెస్'లాహోర్' సమావేశం (1929)లో ప్రాథమిక హక్కులపై తీర్మానాన్ని ఆమోదించారు.
    ఎ. ఎ, బి, సి, డి సరైనవి
    బి. ఎ, బి, సి సరైనవి
    సి. ఎ, సి, డి సరైనవి
    డి. ఎ, బి, డి సరైనవి
14. **'నెహ్రూ రిపోర్ట్'కు సంబంధించి కింది వానిలో సరైన జవాబును గుర్తించండి?**
    ఎ. 1928, మే నెలలో మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన INC ఒక కమిటీని ఏర్పాటు చేసింది
    బి. మోతీలాల్ నెహ్రూ కమిటీ తన రిపోర్ట్‌ను 1928, ఆగస్ట్, 10న సమర్పించినది
    సి. మోతీలాల్ నెహ్రూ సమర్పించిన రిపోర్ట్‌పై ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశం ఏకాభిప్రాయం కుదిరినది
    డి. మోతీలాల్ నెహ్రూ సమర్పించిన రిపోర్ట్ అమలులోకి రాకపోయినప్పటికీ చరిత్రలో 'నెహ్రూ రిపోర్ట్, 1928'గా నిలిచిపోయినది
    ఎ. ఎ, బి, డి సరైనవి
    బి. ఎ, సి, డి సరైనవి
    సి. ఎ, బి, సి సరైనవి
    డి. ఎ, బి, సి, డి సరైనవి
15. **భారత జాతీయ కాంగ్రెస్ 'కరాచీ' నందు నిర్వహించిన సమావేశానికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి?**
    ఎ. 1931లో 'కరాచీ'లో భారతీయ కాంగ్రెస్ సమావేశం జరిగింది
    బి. ఈ సమావేశంలో ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని ఆమోదించారు
    సి. ఈ సమావేశంలో ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని సుభాష్ చంద్రబోస్ ప్రవేశపెట్టారు
    డి. ఈ సమావేశానికి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అధ్యక్షత వహించారు
    ఎ. ఎ, బి, సి సరైనవి
    బి. ఎ, సి, డి సరైనవి
    సి. ఎ, బి, సి, డి సరైనవి
    డి. ఎ, బి, డి సరైనవి
16. **1931లో కరాచిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో 'ప్రాథమిక హక్కులు, ఆర్థిక విధానంపై తీర్మానాన్ని ఎవరు రూపొందిచారు?**
    ఎ. సర్దార్ వల్లభ్ భయ్ పటేల్
    బి. జవహర్‌లాల్ నెహ్రూ
    సి. బిపిన్ చంద్రపాల్ డి. అనిబిసెంట్
17. **కింది అంశాల్లో సరికానిది గుర్తించండి?**
    ఎ. ప్రాథమిక హక్కులు రాజ్యాంగంలోని 3వ భాగం నందు పేర్కొనబడినవి
    బి. ప్రాథమిక హక్కుల వివరణ ఆర్టికల్, 14 నుంచి 35 మధ్య గలదు
    సి. ప్రాథమిక హక్కుల రక్షణకు ఆర్టికల్, 32 ప్రకారం సుప్రీం కోర్ట్ 'రిట్స్'ను జారీ చేస్తుంది.
    డి. ప్రాథమిక హక్కుల రక్షణకు ఆర్టికల్, 226 ప్రకారం హైకోర్ట్‌లు 5 రకాల 'రిట్స్'ను జారీ చేస్తాయి
    సి. అనంతశయనం అయ్యంగార్,
    డి. పీ ఖైతాన్
    డి. పైవన్నీ సరైనవే
22. **'ప్రాథమిక హక్కులను రాజ్యాంగాన్ని ఆత్మ, అంతరంగం వంటివి అని ఎవరు వ్యాఖ్యానించారు? (ఎ)**
    ఎ. జవహర్‌లాల్ నెహ్రూ
    బి. డా.బీఆర్ అంబేద్కర్
    సి. మహాత్మాగాంధీ
    డి. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్
23. **భారతీయ పౌరులతో పాటు, విదేశీయులకు కూడా మనదేశంలో లభించే ప్రాథమిక హక్కులకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి? (సి)**
    ఎ. ఆర్టికల్, 14, 20, 21లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
    బి. ఆర్టికల్ 22, 23, 24ల్లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
    సి. ఆర్టికల్ 15, 16లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
    డి. ఆర్టికల్ 25, 26, 27లో పేర్కొన్న ప్రాథమిక హక్కులు
    ఎ. ఎ, బి, సి, డి సరైనవి
    బి. ఎ, సి, డి సరైనవి
    సి. ఎ, బి, డి సరైనవి
    డి. బి, సి, డి సరైనవి

18. **కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?**
    ఎ. ప్రాథమిక హక్కుల ఉపసంఘం 1. సర్ తేజ్ బహదూర్ సప్రూ
    బి. ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘం 2. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్
    సి. ప్రాథమిక హక్కుల సలహా సంఘం 3. జేబీ కృపలాని
    ఎ. ఎ–2, బి–3, సి–1 బి. ఎ–3, బి–1, సి–2
    సి. ఎ–3, బి–2, సి–1 డి. ఎ–1, బి–2, సి–3
19. **కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?**
    ఎ. ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘం 1. 1947, జనవరి 24
    బి. ప్రాథమిక హక్కుల ఉపసంఘం 2. 1947, ఫిబ్రవరి 12
    సి. ప్రాథమిక హక్కుల సలహా సంఘం 3. 1944–1945
    ఎ. ఎ–3, బి–2, సి–1 బి. ఎ–3, బి–1, సి–2
    సి. ఎ–1, బి–2, సి–3 డి. ఎ–2, బి–3, సి–1
20. **జేబీ కృపలాని అధ్యక్షతన ఏర్పడిన ప్రాథమిక హక్కుల ఉపసంఘంలో సభ్యులు కానిది ఎవరు?**
    ఎ. హర్‌నాంసింగ్, జైరాందాస్ దౌలత్‌రాం, కె.ఎం. మున్షీ
    బి. కె.టి.షా అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
    సి. రాజకుమారి అమృతకౌర్, ఎం.ఆర్. మసాని
    డి. ప్రోమథ్ రంజన్ ఠాగూర్, దామోదర స్వరూప్ సేథ్
21. **జేబీ కృపలాని అధ్యక్షతన ఏర్పడిన ప్రాథమిక హక్కుల ఉపసంఘంలో సభ్యులను గుర్తించండి?**
    ఎ. మౌలానా అబుల్ కలాం ఆజాద్, డా. బీఆర్. అంబేద్కర్
    బి. కేఎం మున్షీ, సయ్యద్ మహ్మద్ సాదుల్లా

సమాధానాలు

1.బి	2.డి	3.ఎ	4.బి
5.డి	6.బి	7.ఎ	8.సి
9.బి	10.ఎ	11.ఎ	12.సి
13.బి	14.ఎ	15.డి	16.బి
17.బి	18.బి	19.ఎ	20.డి
21.ఎ	22.ఎ	23.సి	

శైలేంద్ర రెడ్డి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్